e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 08-10-2025 సంపుటి : 1 సంచిక :114 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఉత్తర కుమారా.. ఏం ఉద్ధరించావ్?

ఉత్తరాంధ్రలో 4 మెడికల్ కాలేజీలకు ఇచ్చింది రూ.2,12 కోట్లే..

'రూ. 2100 కోట్ల అంచనా వ్యయంతో 4 మెడికల్ కాలేజీలకు పెట్టిన మొత్తం ఖర్చు రూ.212 కోట్లు. కానీ, విలాసవంతమైన రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి జగన్ చేసిన ఖర్చు రూ.500 కోట్లు' అంటూ మాజీ సీఎం జగన్ పై టీడీపీ ఆరోపణలు గుప్పిస్తోంది. 'ఉత్తర కుమారా.. ఇదేనా నువ్వు ఉత్తరాంధ్రలో ఉద్దరించిన కథ ' అంటూ ట్వీట్ చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎల్లుండి ఉత్తరాం ధ్రలోని నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరిం ఉత్తరాంధ్రలో 4 మెడికల్ కాలేజీలకు ఇచ్చింది

నీ రుషికొండ ప్యాలెస్కు రూ.500 కోట్లు ఖర్చు చేశావ్

మాజీ సీఎం జగన్ కు తెలుగుదేశం పార్టీ కౌంటర్

ఎల్లుండి నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు వైసీపీ అధినేత



### లెక్కలతో సహా టీడీపీ ట్వీట్లు

జగన్ ఉత్తరాంధ్ర పర్యటన నేపథ్యంలో టీడీపీ ఎదురుదాడి మొదలు పెట్టింది. లెక్కలతో సహా వివరిస్తూ ట్వీట్లు చేస్తోంది.




నర్సీపట్నం మెడికల్ కాలేజి అంచనా వ్యయం రూ.500 కోట్లు కాగా ఖర్చు పెట్టింది 11.37 కోట్లు మాత్రమేనని వెల్లడించింది.



### తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు.





## తెలంగాణపై చంద్రబాబు ఫోకస్

- కొత్త అధ్యక్షుడిని ప్రకటించే చాన్స్
- జూబ్లీహిల్స్ బైపోల్, స్థానిక ఎన్నికల వేళ కీలక పరిణామం

తెలంగాణ రాజకీయాలపై టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారు. రాష్ట్రం లో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ సాయంత్రం పార్టీ తెలంగాణ నేతలతో కీలక సమీక్ష నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ బైపోల్, స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన క్రమంలో ఈ పరిణామం ఆసక్తిని రేపుతోంది. రాష్ట్రంలో టీడీపీకీ క్షేత్ర స్థాయిలో క్యాడర్ ఉన్నా పార్టీ ఎన్నికల్లో పోటీకి దూ రంగా ఉంటూ వచ్చింది. గత అసెంబ్లీ, పార్లమెంట్ జల వివాదాల ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంచాయితీ నడుస్తోంది. బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంలో ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ కాంగ్రెస్ను టార్గెట్ చేస్తోంది. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ సైతం ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ది. ఇటువంటి తరుణంలో తెలంగాణలోకి టీడీపీ రీ ఎంట్రీ అంటే రాజకీయంగా ఎవరికిన్నికల్లోనూ పోటీ చేయలేదు. అయితే జూబ్లీహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయబోతోందా? లేక ఏపీలో బీజేపీ, జనసేనతో కూటమిగా ఉన్న నేప థ్యంలో ఇక్కడ బీజేపీకి మద్దతు ఇస్తుందా? అనేది తేలా ల్సి ఉంది. టీడీపీ నిర్ణయం రాష్ట్ర ఎన్నికల రాజకీయంపై ఖచ్చితంగా ప్రభావం చూపే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.

## కారుణ్యమూర్తి మహర్షి వాల్మీకి

ఘన నివాళులర్పించిన సీఎం చంద్రబాబు



పరిస్థితుల ప్రభావంతో కిరాతకుడిగా వ్యవహరిం చినా.. తపస్సుతో మహనీయుడుగా మారి ప్రపంచాని కే జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి మహర్షి వాల్మీకి అని సీఎం చంద్రబాబు నాయుడు కొనియా డారు. సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇ తిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చంద్రబాబు పూలమాల వేసిన ఘన నివాళి అర్పించారు. జ్ఞాన సముపార్జనకు పరిమితి లేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి అన్నారు. వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని, ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృ తమని ట్విట్టర్ లో సీఎం పేర్కొన్నారు. పవన్ కల్యాణ్, లోకేశ్ శుభాకాంక్షలు వాల్మీకి జయంతి సందర్భంగా ప్రజలందరికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేశ్ శుభా కాంక్షలు తెలిపారు. శ్రీరామచంద్రుని దివ్య చరిత్రను అందించిన మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి అని కొనియాడారు.



## టీడీపీ నేత కుటుంబానికి లోకేశ్ పరామర్శ

పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడుకు ఘన నివాళి

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం గడ్డంవారిపల్లిలో ఇటీవల మృతిచెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్వళ పరామర్శించారు.

## తాడేపల్లి ప్యాలెస్ చుట్టే కల్తీ మద్యం మూలాలు

నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.

మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం

కల్తీ మద్యం మూలాలు మొత్తం తాడేపల్లి ప్యాలెస్ చుట్టేన్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో కల్తీ మద్యం వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపింఉన్నాయని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ కల్తీ మద్యం తయారు చేసే దొంగల ముఠాను పట్టుకుంది తమ ప్రభుత్వమే నని గుర్తు చేశారు. ఆ గుట్టు మేము విప్పితే.. జగన్ కనిపెట్టినట్లు సంబరాలా ప్రశ్నించారు. జగన్ మద్యం కుంభకోణాన్ని పక్కదారి పట్టించేందుకే కొత్త నాటకాలు చేస్తు అని గతంలో చారు. కల్తీ మద్యం మృతులపై వైసీపీ నాయకులు హేళన చేసి



మాట్లాడారని విమర్శిం చారు. నేడు కల్తీ మద్యంపై వైసీపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నిందితులు ఎంతటి వారైనా "ఉపేక్షించేది లేదని మంత్రి అనగాని స్పష్టం చేశారు.



## శోభాయమానంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈవో

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ ఇవాళ అత్యంత వైభవంగా జరిగింది. గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు వేకువజా మున ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె.శీనానా యక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయ కొట్టారు. అశేష భక్తజనం ఉత్సాహంగా పా ల్గొన్నారు. ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ, ము ఖ్య అతిథులు శ్రీనివాస్ శాస్త్రితో కలసి భక్తులతో అమ్మవారి గిరి ప్రదక్షిణలో ముందుకు సాగారు. వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకు న్నారు. పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగు తాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణలో సంప్రదాయ కళా ప్రదర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## మీరు సగం.. మేము సగం విజయానికి ఇది ఒప్పందం!

బిహార్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చింది. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి . అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగఠ్‌బంధన్ సీట్ల పంపకాలపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా, జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా , చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్‌జనశక్తి పార్టీ , ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ భాగం. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఎల్‌జేపీకి భాజపా 25 సీట్లు ఆఫర్ చేసింది. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా పాసవాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఆయన వాటాకు వెళ్లే స్థానాల సంఖ్య పెరిగితే, మాంఝీ-కుశ్వాహాకు కేటాయించే సీట్ల సంఖ్యలో కోత పడే అవకాశం ఉంది. అదే జరిగితే వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఆఫర్ చేసి బుజ్జగించనున్నట్లు సమాచారం.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పరిశ్రమలు, మత్స్య శాఖ కమిషనర్లు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉంటారు. వీరితోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్ ద్వారా నామినేట్ అయ్యే మత్స్యకార వర్గానికి చెందిన సభ్యులు ఈ కమిటీలో ఉండనున్నారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ కమిటీ కృషి చేయనుంది. మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# గవాయిపై దాడి చేసిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలి

**గాయత్రి వార్తలు :** కొత్తగూడెం, భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై షూ విసిరి ఆయనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు. బహుజన సంఘాల కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారతదేశ 140 కోట్ల మంది ప్రజలపై మరియు భారత రాజ్యాంగంపై దాడి అని కావాలని ప్రధాన న్యాయమూర్తి పై దాడికి కుట్రచేశారని ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో పౌర సమాజం ఏకధాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని రాజ్యాంగ శక్తులను రక్షించుకుంటామని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బాలశౌరి,జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్ టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి అంతోటినాగేశ్వరరావు, ఐ ఎల్ పి ఏ అధ్యక్షులు గోపికృష్ణ పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ మారుపాక రమేష్ సాదిక్ పాషా అడ్వకేట్లు భానుప్రియ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ గౌని నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సంజీవ్ బీసీ నాయకులు బండి రాజు గౌడ్ ప్రభాకర్ అంకినీడు ప్రసాద్ మహిళా నాయకులు మేదిని లక్ష్మి,దంసలపూడి భాస్కర్,బామ్ సేఫ్ నాయకులు సాగర్,బండి పల్లి కిరణ్,శివ,కొప్పుల రమేష్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# న్యాయమూర్తి పై దాడి

**– ఖండించిన ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు**

**ఆర్మూర్, గాయత్రి వార్తలు :సెప్టెంబర్ (06)** న్యాయమూర్తి (సిజేఐ) బి.ఆర్ గవాయ్ పై కాలి బూటుతో దాడికి యత్నించినటువంటి న్యాయవాది యొక్క ప్రవర్తనను ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ఉపాధ్యక్షుడు గటడి ఆనంద్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ కోర్టు విధులను బహిష్కరించి బార్ హాలు నందు సమావేశమై తీవ్రంగా ఖండించడ మైనది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులైన లోక భూపతి రెడ్డి, గంట సదానందం, గంట విప్లవ్, రూ య్యలు రాజేశ్వర్, చిలుక కిష్టయ్య, అమితాబ్ కిరాడ్ మాట్లాడుతూ న్యాయవాదులు దాఖలు చేసినటువంటి పిటిషన్ల పైన న్యాయమూర్తులు వారి యొక్క పూర్తి పరిజ్ఞానంతో మనకు మోదమైన, ఖేధమైన తీర్పులు ఇచ్చినప్పటికిని న్యాయవాదులు సంయమనంతో ఉండవలసిన అవసరం ఉందని. న్యాయమూర్తుల పైన ఇటువంటి ప్రతిస్పందనలు ఏ న్యాయవాది కూడా చేయడం సరైనది కాదని. దీన్ని ముక్తకంఠంతో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి న్యాయవాది తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉందని. ఇలాంటి చర్యల వల్ల న్యాయవ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా ప్రతి బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులకు సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉందని కానీ దీన్ని కొందరు రాజకీయం చేస్తూ న్యాయమూర్తి కులాన్ని ఆపాదించి రాజకీయం చేసే ప్రయత్నం చేయడం సరైనదికాదని. న్యాయమూర్తిని ప్రతి న్యాయవాది ఓ దేవుడుగా భావించి గౌరవించడం జరుగుతుందని. దీన్ని ఓ కులానికి పరిమితం చేసి మాట్లాడడం, రాజకీయం చేయడం సరైనది కాదని. అందుకే న్యాయమూర్తి న్యాయవాది చేసిన దుష్ట చర్యను సైతం క్షమిస్తూ న్యాయవాధిపై ఎటువంటి కేసులు బనాయించవద్దని చెప్పడం ఎంతో గౌరవంతో కూడిన హుందాతనం ఇది సామాన్య వ్యక్తులతో సాధ్యమయ్యే పని కాదు కావున న్యాయమూర్తివలే న్యాయవాదులు సైతం గౌరవంగా ఉండి న్యాయవ్యవస్థను, న్యాయాలయ గౌరవాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా వక్తలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఆర్మూర్ ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, కోశాధికారి గజ్జల చైతన్య న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు..




# మహాత్మా గాంధీపై వ్యాఖ్యలు శ్రీకాంత్ భారత్ అరెస్ట్ చేయాలని వాసవి క్లబ్స్ డిమాండ్

**– దేశ తండ్రి అవమానం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు**

**గాయత్రి వార్తలు :** మహాత్మా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ భారత్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తీవ్రంగా డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు ఎరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ ు “ప్రపంచవ్యాప్తంగా అహింసకు ప్రతీకగా నిలిచిన బాపూజీపై చేసిన అసభ్య వ్యాఖ్యలు చాలా నిందనీయమైనవి, దేశ గౌరవానికి అవమానం” అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఉన్న ఆ వ్యాఖ్యలను వెంటనే తొలగించడంతోపాటు, ఆయన్ని అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. దేశ తండ్రిపై ఇలాంటి దుర్వచనాలు మాట్లాడడం మానసిక అస్థిరతకు సంకేతమని, ఇటువంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో ఎవ్వరూ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్లకు ర్యాలీలు నిర్వహించి, ఫిర్యాదు పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీని అవమానించడం ద్వారా ప్రచారం పొందాలనే ప్రయత్నం అత్యంత నిందనీయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్, సర్వీస్ సెక్రటరీ బోడా ప్రకాష్, ట్రెజరర్ సుజాతా రమేష్, యాద నాగేశ్వర్‌రావు, రెణికుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుని జీవిత ఖైదువివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**గాయత్రి వార్తలు :** నేరం సంఖ్య: సంఖ్య: కేసు నెం.27/2021 - సెక్షన్ 302 ప్రకారం, సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన పెద్దగొల్ల బీరప్ప కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ, గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ నయమూర్తి జి.భవానీచంద్ర తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని యెడల 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు.కేసు వివరాలలోనికి వెళ్లితే: నిందితుడు పెద్దగొల్ల బీరప్ప కుటుంబ కలహాలతో భార్యను వదిలి సదాశివపేటలో కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు. ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం విషయంలో మృతుడు పాపయ్య, మరి కొందరు తనను తిట్టి, అవమానించగా, పాపయ్య తనపై మూత్రం పోశాడని మనుసులో ఉంచుకొని, తనను అవమానించిన పాపయ్య ను చంపాలని నిర్ణయించుకొని, తేది: 05-08-2021 నాటి రాత్రి సుమారు ఉదయం 3 గంటల సమయంలో లక్ష్మీ కాంప్లెక్స్ వద్ద నిద్రలో ఉన్న పాపయ్యను ఒక పెద్ద రాయితో తలకు మూడు సార్లు బలంగా కొట్టి హత్య చేశాడు. ఇట్టి విషయమై ఫిర్యాది పెద్దగొల్ల సుభాష్ తన తండ్రిని చంపిన పెద్దగొల్ల బీరప్ప పై చట్టరిత్యా తగు చర్య తీసుకోవలసిందిగా సదాశివపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ న్యాయమూర్తి జి.భవానీచంద్ర నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుని వివరాలు: పెద్దగొల్ల బీరప్ప తండ్రి: కోమరయ్య, వయసు 32 సంవత్సరాలు, వృత్తి: కూలీ, స్థలం: చౌటకూర్ గ్రామం, ప్రస్తుతం తిమ్మన్నగూడ, నివాసం: నిజాంపూర్ గ్రామం, సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లా.నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ, అప్పటి యస్.హెచ్.ఒ., ఇన్వెస్టిగేషన్ అధికారి, సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత యస్.హెచ్.ఒ. వెంకటేశ్ ఇన్స్పెక్టర్, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ రవీందర్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, కె. సత్యనారాయణ ఎస్ఐ. లను ఎస్పీ అభినందించారు.




# 11వ భారత జాతీయ జానపద సాహిత్య భాష సదస్సుకు డా. బానోత్ స్వామి.



**గాయత్రి వార్తలు :** కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ తెలుగు శాఖలో ప్రస్తుతం పోస్ట్ డాక్టోరల్ ఫెలో గా పనిచేస్తున్న డా.బానోత్ స్వామి కి పంజాబ్ విశ్వవిద్యాలయం జానపద భాషా శాఖ మరియు భారతీయ భాష సంస్థ నుండి సదస్సు ఆహ్వానం అందింది. భారతీయ భాష సంస్థ మైసూరు మరియు పంజాబ్ విశ్వవిద్యాలయం జానపద శాఖ వారు సంయుక్తగా నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు అక్టోబర్ 8 నుండి 10 2025 వరకు జరిగే భారత జాతీయ లింగ్విస్టిక్స్ మరియు జానపద సాహిత్యం అనే సదస్సులో తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న గిరిజన మౌఖిక భాషలు అనే అంశం మీద పత్ర సమర్పణ చేయనున్నారు. సదస్సుకు ఎంపికైన డా:బానోత్ స్వామి కు విశ్వవిద్యాలయం ఆర్ట్స్ డీన్ ఆచార్య సురేష్ లాల్, పర్యవేక్షకులు జరుపుల రమేష్, తెలుగు శాఖ అధ్యక్షులు మామిడి లింగయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు మరియు తెలుగు శాఖ అధ్యాపకులు అభినందించారు.

# సదాశివునిపాలెం సర్పంచ్ అభ్యర్థిగా యశోద



**గాయత్రి వార్తలు :** సత్తుపల్లి మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాకు యశోద పోటీ చేస్తే గెలుపు ఖాయమని గ్రామ ప్రజల్లో చర్చ సాగుతుంది. గతంలో రెండుసార్లు యశోద వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలుపొందారని . ఈ సందర్భం గా గ్రామ ప్రజల్లో ఆమెకు మంచి పేరుందని. అదేవిధంగా భర్త చందు ఆర్ఎంపి వైద్యుడి గా 30 సంవత్సరాలనుండి అందరికీ అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ఏసమయంలోనై నా ఎలాంటి ఆపదలో ఉన్న ఆదుకునే వ్యక్తిగా పేరు ఉందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారని, ఈ నేపథ్యంలో యశోద కుటుంబ సభ్యులతో గ్రామ ప్రజలకు మంచి సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయని. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ గా పోటీ చేసే అవకాశం వస్తే యశోద గెలుపు ఖాయమని గ్రామ ప్రజల్లో చర్చ సాగుతుంది. సర్పంచ్ కు పోటీ చేసే విషయంలో చందు ఫ్యామిలీకి మండల , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సదాశివునిపాలెం సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలుపు ఖాయం అని కొంతమంది గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

**గాయత్రి వార్తలు :** ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి - సుప్రీం కోర్ట్ న్యూఢిల్లీ : ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. ‘ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి’ అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.



# జిల్లెల గడ్డ ఎస్సీ గురుకుల విద్యార్థి మృతి తల్లిదండ్రులకు తీరని లోటు...

**– టిఆర్ జిపిఏ జిల్లా అధ్యక్షులు తుమ్మ కృష్ణ**



**గాయత్రి వార్తలు :** హుస్నాబాద్ మండలం జిల్లెల్ల గడ్డ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 8 వ తరగతి విద్యార్థి సానాదుల వివేక్ మృతి చెందిన తల్లిదండ్రులకు తీరనిలోటని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తుమ్మ కృష్ణ మాట్లాడుతూ కారిడార్ లోని ఆడుకొనుచుండగా మెడకు తాడు బిగించుకుని అనుమాదాస్పతి లో మృతి చెందాడని తెలిపారు. ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. ఇలాంటి ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు బిగించాలని కోరారు. ఈ మృతిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యగల్ల పోచయ్య, మాచపురం కృష్ణ, నూకల సత్యం తదితను పాల్గొన్నారు.

# జీఎస్టీపై అవగాహన సదస్సు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్ చిత్తూరి

జీఎస్టీ పన్నులు తగ్గింపుపై పట్టణంలోని శ్రీ సరస్వతీ బాయి మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన ,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు,

పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యవసాయ యంత్రాలపై 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం,ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు.ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. ఎంఎస్ఎంలపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు,వ్యవసాయ,విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని ,మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అలాగే విద్యార్థులు అడిగిన పలు అనుమానాలను వారు నివృత్తి చేశారు.విద్యార్థినీలు మాట్లాడుతూ పాఠశాల నందు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జిఎస్టి సవరణ సమీకరణను తమపాఠశాల ఉపాధ్యాయులు తమకు అర్థమయ్యే విధంగా అవగాహన సదస్సు ద్వారా తెలియజేశారని. చదువుకునే విద్యా వస్తువులపై జీరో శాతం జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడంవిద్యకు సంబంధించిన వస్తువులకు పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ముఖ్యంగా పెన్సిళ్లు, షార్ప్?నర్లు, క్రేయాన్స్, పేస్టల్ రంగులు, మ్యాప్? పటాలు, ఛార్టులు, గ్లోబులపై ఇకపై ట్యాక్స్? పడదు. ఇంతకుముందు వరకు 12 శాతం ట్యాక్సులు ఉన్న నోటు




బుక్కులు, ఎక్సర్?సైజ్? బుక్స్?లను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. 5శాతం శ్లాబులో ఉన్న చిన్నారులు వాడే ఏరేజర్స్?ను జీరో ట్యాక్స్?గా జీరో చేయడంపై విద్యార్థులంతా హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.. గతము జీఎస్టీ తగ్గింపు పై తమ ఉపాధ్యాయులు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొన్నామని తెలియజేశారు. ఈ కాంపిటీషన్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి బహుమతులు ప్రధానం చేశారని ఈ సందర్భంగా విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, ఇలాంటి కాంపిటీషన్ ద్వారా తమకు ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విధానాలు అవగాహన తెలియపరచడమే కాక వాటిని మేము మరింత మెరుగుపరుచుకునే విధంగా ఇలాంటి కాంపిటీషన్ నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో.. సురేష్ జిఎస్టి అవగాహన కర్త. గోపి మాధవి సురేంద్ర బాబు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జగన్మోహన్ రెడ్డి జీవితం నకిలీకి చిరునామా డా.యం.ఉమేష్ రావు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 7, గాయత్రి వార్తలు :
రిపోర్టర్: రంజిత్ చిత్తూరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితమంతా నకిలీకి చిరునామా అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.అన్నమయ్య జిల్లా, ములకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారీ కేంద్రం కేసులో మొత్తం 14 మందిని గుర్తించిన పోలీసులు ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసారని, టీడీపీ నేతలు జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయం పై దర్యాప్తు జరుగుతోందని, ముందుగానే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి



చాలామంది చనిపోతే, అసెంబ్లీ సాక్షిగా వైసీపీ మంత్రి జోగి రమేష్ ఆ మరణాలను అవహేళన చేశారని, అదే ప్రస్తుత కూటమి పాలనలో కల్తీ మద్యాన్ని పట్టుకొని, నిందితులపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సీఎం చంద్రబాబు పక్షపాత రహిత పాలన మరోసారి రుజువు చేశారని గుర్తు చేశారు.కల్తీ మద్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చిరునామాగా మార్చివేసి, ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేసి, కల్తీ మద్యం అమ్మి, ప్రజల ప్రాణాలతో ఆడుకున్న జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.మద్యపానం సేవించే వారిని 25 ఏళ్ళకి తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డికి నకిలీ మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. సొంత కుటుంబ సభ్యులతో పద్యం వ్యాపారం చేయిస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు, వైఎస్ రెడ్డి చేత జగన్మోహన్ రెడ్డి చేయిస్తున్న వ్యాపారం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**- బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలు**

**- గంగమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**- గడపగడపకు వెళ్లి స్థానిక ప్రజల ఆతిథ్యం స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**- మీరు పలికిన ఘన స్వాగతానికి జన్మజన్మల రుణపడి ఉంటా అని స్థానికులకు అభివాదం చేసిన మాజీ ఎమ్మెల్యే**

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:
రిపోర్టర్ మునిరత్నం

శ్రీకాళహస్తి మండలంలోని రామానుజ పల్లి గ్రామంలో మంగళవారం స్థానిక ప్రజలు గంగమ్మ కొలుపును అత్యంత వైభవంగా జరుపుకున్నారు. స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ కాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొలుపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా రామానుజ పల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయం వద్దకు చేరుకోగానే స్థానిక ప్రజలు అత్యంత వైభవంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి పూలమాలలు వేసి శాలవుల కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గంగమ్మ ఆలయం వద్దకు తీసుకుని వెళ్లి అమ్మవారు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ పూజారి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని స్థానిక ప్రజలు గడపగడపకు ప్రచారాన్ని తలపెట్టే విధంగా ప్రతి ఇంటికి అతన్ని సాదరంగా ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని చూసిన బియ్యపు మధుసూదన్ రెడ్డి పర్వశించిపోయారు. మీరు చూపిన ఆధార అభిమానాలు జన్మజన్మల మీకు రుణపడి ఉంటానని స్థానిక ప్రజలకు కన్నీళ్లపర్వంతరమై చెప్పారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ ఏర్పేడు మండలం ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, కూనాటి వెంకటేష్ యాదవ్, కూనాటి మనోహర్ యాదవ్, కూనాటి మోహన్ యాదవ్, కూనాటి వెంకటరమణ యాదవ్, కూనాటి హరి యాదవ్, గజ్జి



వాసు యాదవ్, చింత వెంకటేష్ యాదవ్, బాపన పెంచలయ్య, కలపాటి చంద్ర, కూనాటి కోటీశ్వరరావు యాదవ్, చింత పాండురంగయ్య యాదవ్, చింత బాబు యాదవ్, ఉదయగిరి సుధాకర్, ఒళ్ళు చెంచురామయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ వింగ్ అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డి, శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు, రెడ్డిపల్లి సర్పంచ్ వెంపల్ల సురేంద్ర యాదవ్, ఏనుగారి నాగ భూషణ్ యాదవ్, శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుల్లూరు గురునాథం రెడ్డి, కూనాటి చెంచయ్య యాదవ్, మద్దు గురవ యాదవ్, ముద్దుమూడి సింగమల గురవయ్య, మనమాసి ప్రసాద్ యాదవ్, ఎల్లంపల్లి శంకర్ యాదవ్, తిమ్మవరం శేఖర్ యాదవ్, బివి పురం సర్పంచ్ బిల్లు చంద్రబాబు యాదవ్, బిల్లు జయరామయ్య యాదవ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు బంగారు దిలీప్, ఊరందూరు నవీన్, ఊరందరు పవన్ గౌడ్, యానాది శివకుమార్, అద్దంకి నరేష్ నాయుడు, కొత్తూరు మురళి నాయుడు, కుంటు పూడి కోటేశ్వరరావు, కుంటు పూడి సర్పంచ్ కిరణ్ రాయల్, కుంటిపూడి సురేంద్ర రాయల్, శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, ముద్దుమూడి సర్పంచ్ రవి శేఖర్ బాబు, కూనాటి హరి యాదవ్, వెలంపాడు నరసింహారెడ్డి, శ్రీకాళహస్తి మండలం శ్రీకాళహస్తి మండలం వైస్ ఎంపీపీ అక్కుపల్లి భానుమూర్తి యాదవ్, బిల్లు చెంచయ్య యాదవ్, ప్రసాద్ నాయుడు, లవకుమార్ నాయుడు, జడపల్లి జయచంద్ర, సీతారాంపేట గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీయుతంగా సహాయం చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్ చిత్తూరి




శ్రీకాళహస్తి రూరల్ లో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక సాయం కొరకు అభ్యర్థించిన వారి అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బొజ్జల బృందమ్మ స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారులి శ్రీకాళహస్తి రూరల్ మండలం నందు 9,04,857/- రూపాయల చెక్కులను 14 మంది లబ్ధిదారులకు పంపిణి చేసిన బొజ్జల బృందమ్మ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు అభ్యర్థించిన పలువురి అభ్యర్థనను మన్నించి సీ ఎం ఆర్ ఎఫ్ ద్వారా నిర్భాగ్యులకు సహాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారన్నారు . అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అత్యధికంగా సహాయం చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారన్నారు ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ ఇంటింటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు

# ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్ చిత్తూరి

రాహుల్ గాంధీ గారి పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలతో శ్రీకాళహస్తి మండలం విశాలాక్ష్మి నగర్ నందు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.

తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర సంస్థ అయినటువంటి ముఖ్య ఎన్నికల కమిటీ(చీఫ్ ఎలక్షన్ కమిషన్) చేస్తున్నటువంటి అవకతవకలను ప్రజలకు చేరువ చేయు కార్యక్రమమే ఓట్ చోర్ గద్దిచోడ్ అని రాబోవు రోజుల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఇటువంటి అవకతవకలపై పూర్తి వ్యతిరేకతను తెలిపే రోజులు చాలా తొందరలోనే ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,బద్రి,మహేష్, తరుణ్,అరుణ్,చంద్రు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# సెమీస్ కు చిత్తూరు జట్టు

అనంతపురం, గాయత్రి వార్తలు :
రిపోర్టర్: రంజిత్ చిత్తూరి



అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానం వేదికగా జే-శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు సెమీస్ కు చేరింది. మంగళవారం పటిష్టమైన అనంతపురం జట్టుపై గెలుపొంది సెమీస్ కు దూసుకెళ్ళింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 15 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి 130 పరుగులు చేసింది. చిత్తూరు జట్టులో వెంకీ(స్కై లైన్ రిపోర్టర్) 64(27) పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం ఛేదనకు దిగిన అనంత జట్టు 15 ఓవర్లకు 120 పరుగులకే పరిమితమై 10 పరుగుల తేడాతో ఓటమిని చవి చూసింది. శ్రీకాళహస్తి నుంచి ఉమ్మడి చిత్తూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాశక్తి రిపోర్టర్ కామేష్ 3 ఓవర్లలో కేవలం 13 పరుగులే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలకభూమిక పోషించాడు. చిత్తూరు బుధవారం ఉదయం నెల్లూరు జట్టుతో సెమీస్ లో తలపడుతుంది. చిత్తూరు జట్టు తన మొదటి మ్యాచ్ లో విజయనగరంపై ఘన విజయం సాధించింది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల చిత్తూరు టీమ్ ను అభినందించారు.

# కావలి రూరల్ మండలం చౌదరిపాలెంలోని

కావలి: గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి



శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలోని శ్రీ సీతారాములను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం రాత్రి దర్శించుకున్నారు.. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.. తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే స్వీకరించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు..

# గౌరవనీయులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి ..

కావలి : గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి



పుణ్య దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అందరూ చల్లగా ఉండాలని శ్రీ కలుగోల శాంభవి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈరోజు శ్రీ కలుగోల శాంభవి దేవస్థానంలో పూజలు నిర్వహించారు.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన

కావలి : గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి



నెల్లూరు నగరంలోని GKS సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కావలి టౌన్ లోని 35వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ శ్రీ లక్ష్మీనరసింహ ని పరామర్శించి ధైర్యం చెప్పిన కావలి మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి.

# విద్యార్థి దశ నుంచే భగవద్గీతను అభ్యసించాలి



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు
రిపోర్టర్ మునిరత్నం

భగవద్గీత మకరందాన్ని విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు అభ్యసించాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ప్రజాభూమి ఆర్సి ఇన్చార్జి శ్రీకాళహస్తి నియోజకవర్గం పెరిమిడి రఘు కుమారుడు సాయి తేజ కి భగవద్గీత మకరందాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లెంభాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భగవద్గీత ను అధ్యయనం చేయటం వల్ల విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతో పాటు నేటి సమాజంలో ఉన్న జీవనశైలి విధానంపై సరేన అవగాహన ఉంటుందని.చిన్ననాటి నుంచే భగవద్గీతను అధ్యాయం చేయటం వల్ల ప్రతి సమస్యకు భగవద్గీత సరైన మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులకు తెలుగులో చదివే విధంగా భగవద్గీతను హైందవ వారి సౌజన్యంతో బొమ్మలతో కూడిన భగవద్గీతను త్వరలో అందుబాటులో తెస్తామని తెలిపారు.అనంతరం సాయి తేజ మాట్లాడుతూ నాకు చిన్ననాటి నుంచే గ్రంధాలు చదవడం ఆసక్తి ఎక్కువ అన్నారు. భగవద్గీత చదవాలన్న కోరికను తమ ద్వారా భగవద్గీతను అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పెరిమిడి రఘు, పెరిమిడి సంతోష్ కుమార్ పాల్గొన్నారు

# తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడసేవ




తిరుమల, అక్టోబర్ 07 గాయత్రి వార్తలు :
రిపోర్టర్: రంజీత్ చిత్తూరి

తిరుమలలో మంగళవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. పౌర్ణమి గరుడ సేవ వీక్షించడానికి వేలాది సంఖ్యలో భక్తులు స్వామివారిని కనులారా చూసి తరించడానికి తరలివచ్చారు ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు శ్రీ నరేష్, పేష్కార్ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గవాయిపై దాడి చేసిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలి

గాయత్రి వార్తలు

కొత్తగూడెం, భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై షూ విసిరి ఆయనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.బహుజన సంఘాల కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారతదేశ 140 కోట్ల మంది ప్రజలపై మరియు భారత రాజ్యాంగంపై దాడి అని కావాలని ప్రధాన న్యాయమూర్తి పై దాడికి కుట్రచేశారని ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో పౌర సమాజం ఏకధాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని రాజ్యాంగ శక్తులను రక్షించుకుంటామని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బాలశౌరి,జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్ టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి అంతోటినాగేశ్వరరావు, ఐ ఎల్ పి ఏ అధ్యక్షులు గోపికృష్ణ పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ మారుపాక రమేష్ సాదిక్ పాషా అడ్వకేట్లు భానుప్రియ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ గౌని నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సంజీవ్ బీసీ నాయకులు బండి రాజు గౌడ్ ప్రభాకర్ అంకినీడు ప్రసాద్ మహిళా నాయకులు మేదిని లక్ష్మి,దంసలపూడి భాస్కర్,బామ్ సేఫ్ నాయకులు సాగర్,బండి పల్లి కిరణ్,శివ,కొప్పుల రమేష్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# న్యాయమూర్తి పై దాడి

– ఖండించిన ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు

గాయత్రి వార్తలు

న్యాయమూర్తి (సిజేఐ) బి.ఆర్ గవాయ్ పై కాలి బూటుతో దాడికి యత్నించినటువంటి న్యాయవాది యొక్క ప్రవర్తనను ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ఉపాధ్యక్షుడు గటడి ఆనంద్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ కోర్టు విధులను బహిష్కరించి బార్ హాలు నందు సమావేశమై తీవ్రంగా ఖండించడ మైనది.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులైన లోక భూపతి రెడ్డి, గంట సదానందం, గంట విప్లవ్, రూ య్యలు రాజేశ్వర్, చిలుక కిష్టయ్య, అమితాబ్ కిరాడ్ మాట్లాడుతూ న్యాయవాదులు దాఖలు చేసినటువంటి పిటిషన్ల పైన న్యాయమూర్తులు వారి యొక్క పూర్తి పరిజ్ఞానంతో మనకు మోదమైన, ఖేధమైన తీర్పులు ఇచ్చినప్పటికిని న్యాయవాదులు సంయమనంతో ఉండవలసిన అవసరం ఉందని. న్యాయమూర్తుల పైన ఇటువంటి ప్రతిస్పందనలు ఏ న్యాయవాది కూడా చేయడం సరైనది కాదని. దీన్ని ముక్తకంఠంతో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి న్యాయవాది తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉందని. ఇలాంటి చర్యల వల్ల న్యాయవ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా ప్రతి బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులకు సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉందని కానీ దీన్ని కొందరు రాజకీయం చేస్తూ న్యాయమూర్తి కులాన్ని ఆపాదించి రాజకీయం చేసే ప్రయత్నం చేయడం సరైనదికాదని. న్యాయమూర్తిని ప్రతి




న్యాయవాది ఓ దేవుడుగా భావించి గౌరవించడం జరుగుతుందని. దీన్ని ఓ కులానికి పరిమితం చేసి మాట్లాడడం, రాజకీయం చేయడం సరైనది కాదని. అందుకే న్యాయమూర్తి న్యాయవాది చేసిన దుష్ట చర్యను సైతం క్షమిస్తూ న్యాయవాధిపై ఎటువంటి కేసులు బనాయించవద్దని చెప్పడం ఎంతో గౌరవంతో కూడిన హుందాతనం ఇది సామాన్య వ్యక్తులతో సాధ్యమయ్యే పని కాదు కావున న్యాయమూర్తివలే న్యాయవాదులు సైతం గౌరవంగా ఉండి న్యాయవ్యవస్థను, న్యాయాలయ గౌరవాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా వక్తలు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఆర్మూర్ ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, కోశాధికారి గజ్జల చైతన్య న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు..

# మహాత్మా గాంధీపై వ్యాఖ్యలు శ్రీకాంత్ భారత్ అరెస్ట్ చేయాలని వాసవి క్లబ్స్ డిమాండ్

– దేశ తండ్రి అవమానం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

గాయత్రి వార్తలు

మహాత్మా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ భారత్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తీవ్రంగా డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు ఎరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ ు "ప్రపంచవ్యాప్తంగా అహింసకు ప్రతీకగా నిలిచిన బాపూజీపై



చేసిన అసభ్య వ్యాఖ్యలు చాలా నిందనీయమైనవి, దేశ గౌరవానికి అవమానం" అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఉన్న ఆ వ్యాఖ్యలను వెంటనే తొలగించడంతోపాటు, ఆయన్ని అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. దేశ తండ్రిపై ఇలాంటి దుర్వచనాలు మాట్లాడడం మానసిక అస్థిరతకు సంకేతమని, ఇటువంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో ఎవ్వరూ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్లకు ర్యాలీలు నిర్వహించి, ఫిర్యాదు పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీని అవమానించడం ద్వారా ప్రచారం పొందాలనే ప్రయత్నం అత్యంత నిందనీయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్, సర్వీస్ సెక్రటరీ బోడా ప్రకాష్, ట్రెజరర్ సుజాతా రమేష్, యాద నాగేశ్వర్‌రావు, రెణికుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుని జీవిత ఖైదువివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

గాయత్రి వార్తలు

నేరం సంఖ్య: సంఖ్య: కేసు నెం.27/2021 - సెక్షన్ 302 ప్రకారం, సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన పెద్దగొల్ల బీరప్ప కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ, గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ నయమూర్తి జి.భవానీచంద్ర తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని యెడల 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు.కేసు వివరాలలోనికి వెళ్లితే: నిందితుడు పెద్దగొల్ల బీరప్ప కుటుంబ కలహాలతో భార్యను వదిలి సదాశివపేటలో కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు. ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం విషయంలో మృతుడు పాపయ్య, మరి కొందరు తనను తిట్టి, అవమానించగా, పాపయ్య తనపై మాత్రం పోశాడని మనసులో ఉంచుకొని, తనను అవమానించిన పాపయ్య ను చంపాలని నిర్ణయించుకొని, తేది: 05-08-2021 నాటి రాత్రి సుమారు ఉదయం 3 గంటల సమయంలో లక్ష్మీ కాంప్లెక్స్ వద్ద నిద్రలో ఉన్న పాపయ్యను ఒక పెద్ద రాయితో తలకు మూడు సార్లు బలంగా కొట్టి హత్య చేశాడు. ఇట్టి విషయమై ఫిర్యాది పెద్దగొల్ల సుభాష్ తన తండ్రిని చంపిన పెద్దగొల్ల బీరప్ప పై చట్టరిత్యా తగు చర్య తీసుకోవలసిందిగా సదాశివపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ న్యాయమూర్తి జి.భవానీచంద్ర నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.




నిందితుని వివరాలు: పెద్దగొల్ల బీరప్ప తండ్రి: కోమరయ్య, వయసు 32 సంవత్సరాలు, వృత్తి: కూలీ, స్థలం: చౌటకూర్ గ్రామం, ప్రస్తుతం తిమ్మన్నగూడ, నివాసం: నిజాంపూర్ గ్రామం, సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లా.నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ, అప్పటి యస్.హెచ్.ఒ., ఇన్వెస్టిగేషన్ అధికారి, సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత యస్.హెచ్.ఒ. వెంకటేశ్ ఇన్స్పెక్టర్, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ రవీందర్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, కె. సత్యనారాయణ ఎస్.ఐ. లను ఎస్పీ అభినందించారు.